సర్వేలో తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి బ్యూరో నవంబరు 14, ప్రభాతవార్త: సర్వేలో ఎలాంటి తప్పులు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేటలో గురువారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాల నమోదును, ధాన్యం సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారములు క్షుణ్ణంగా నింపే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారములను తప్పు లేకుండా నమోదు చేయాలని అన్నారు. సర్వే లక్ష్యాలు నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్ల దేనని, అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్ళాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్ లలో ఎన్యూమరేటర్లు ద్వారా సర్వే ప్రక్రియ కొనసాగించాలన్నారు. ప్రజలు సరైన సమాచారాన్ని ఇచ్చి సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు గురుకుల విద్యార్థులు

నర్సాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:

నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు బేస్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌జిఎఫ్ పాఠశాల క్రీడా సమైక్య అధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో జరిగిన ఉమ్మడి జిల్లాల బేస్ బాల్ ఎస్‌జిఎఫ్ సెలక్షన్స్ 14,17 కేటగిరి లో నర్సాపూర్ గురుకుల విద్యార్థులు 20 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మేరకు గురువారం సిద్దిపేట జిల్లాలోజరిగిన బేస్ బాల్ పోటీల్లో ఉమ్మడి జిల్లాల నుండి నర్సాపూర్ గురుకుల విద్యార్థులు పల్గొన్నారిన తెలిపారు. ఈ మేరకు బేస్‌బాల్ పోటీలో తమ క్రీడా నైపుణ్యాన్ని చూపి రాష్ట్ర స్థాయికి పది మంది గురకుల విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పది మంది విధ్యార్థులను గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయి, రవి, వైస్ ప్రిన్సిపాల్ కిషోర్, పిడి లక్ష్మణ్, పి ఈ టి ,రాజు, లింగం. మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించారు.

ధాన్యం కొనుగోలులో సమస్యలు రాకుండా చూడాలి

అటవీ, పర్యావరణంశాఖ మంత్రి (జిల్లా ఇన్‌చార్జి మంత్రి) కొండా సురేఖ

సంగారెడ్డి బ్యూరో నవంబరు 14 ,ప్రభాతవార్త: జిల్లాల్లో ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడా చిన్న సమస్య ఉత్పన్నం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణం మరియు దేవాదాయ శాఖ మంత్రి (ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి) కొండా సురేఖ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి ధాన్యం కొనుగోలు పై ఉమ్మడి మెదక్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలుపై ఎక్కడా ఎటువంటి వ్యాఖ్యలకు తావులేకుండా విజయవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ట్రాన్స్‌పోర్ట్, మిల్లర్ల విషయంలో రైతులకు సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, జిల్లాల్లో రోజువారీగా జరిగే ధాన్యం కొనుగోలు గురించి తెలుసుకోవడంపాటు నివేదికలను తెప్పించుకుని పర్యవేక్షించాలని, అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం జిల్లాల్లో జరిగిన కొనుగోలు నివేదికలను పంపించాలన్నారు. దొడ్డు, సన్న వడ్ల కొనుగోలుకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సన్న వడ్ల ఇచ్చే బోనస్ విషయంలో అలస్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. బయటి రాష్ట్రాల నుండి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం దిగుమతి కాకుండా జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు 48 గంటలలో రైతులకు డబ్బులు అందేలా చూడాలన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి పాడవకుండా వాతావరణ శాఖ అధికారుల సూచనల మేరకు రైతులను అప్రమత్తం చేయడంతో పాటు ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పలిన్లు, గన్ని సంచులు, మాయిస్చర్ మిషన్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. కొనుగోలు విషయంలో రైతులు గందరగోళానికి గురికాకుండా చూడడంతో పాటు, పండించిన చివరి గింజ వరకు కొనుగోలు జరుగుతుందనే విషయం రైతులకు చేరేలా చూడాలని, అవసరమైన చోట భోజన ఏర్పాట్లను చేపట్టాలని మంత్రి అధికారులకు అదేశించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలో 2.11 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుబడి రావడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా 215 దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 39,662 మెట్రిక్ టన్నుల వరిదాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు డబ్బులు చెల్లించే ప్రక్రియను కూడా వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎక్కడ సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉంటున్నామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి, సివిల్ సప్లై డిఎం కొండల్‌రావు, సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారి రియాజ్, పీడీ డీఆర్డీఏ జ్యోతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దేశ భవితవ్యం విదార్థుల చేతుల్లోనే

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

జోగిపేట, నవంబరు 14, ప్రభాతవార్త:

విద్యార్థులు దేశ భవిష్యత్ నిర్మాతలని, భావి భారత భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. అందోలులోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం జరిగిన పదవ జోనల్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల్లోనైనా జీవితంలోనైనా గెలుపోటములు సహజమని, ఓటమితో కృంగిపోకుండా మరింత పట్టుదలతో కృషిచేసి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. బాలికలు ఎందులోనూ బాలురకంటే తక్కువనే భావనను పక్కన బెట్టి, ఆత్మస్థైర్యంతో అన్నిరంగాల్లో ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుత సమాజంలో కేవలం చదువుపైనే విద్యార్థులను దృష్టిసారించేలా చూస్తున్నారని, ఇది సరైనది కాదని, తప్పనిసరిగా చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి ప్రతీ రోజు కొంత సమయాన్ని క్రీడామైదానంలో గడపటంతోపాటు లైబ్రరీలోనూ గడపాలని పేర్కొన్నారు. సమాజంలో మార్పు కేవలం విద్యార్థుల వల్లే సాధ్యమని ఆయన తెలిపారు. అంతకుముందు కొంత సేపు కబడ్డీ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. పాఠశాలలో కిచెన్ షెడ్డు, బాయిలర్స్, కాంపౌండ్‌వాల్‌లాంటి బేసిక్ సదుపాయాలు సరిగా లేవని, వాటిని వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. కళాశాల ప్రాంగణం లెవలింగ్ చేయాలన్నారు. విద్యుత్ సమస్య లేకుండా చూడాలని, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సరైనరీతిలో జరగాలని, విద్యార్థులకు ఆరోగ్యరమమైన అవసరాలు తీర్చేవిధంగా తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సద్గుణ, తహసీల్దార్ విష్ణుసాగర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, పిఇటి గణపతి, కౌన్సిలర్లు రంగ సురేష్ గుప్త, చందర్, హరిక్రిష్ణగౌడ్, దుర్గేష్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల పరిశీలన...

ఈ సందర్భంగా పక్కనే ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. అక్కడ విద్యార్థుల పరిస్థితులు, పాఠశాల సౌకర్యాలపై మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రభుత్వం విద్యా, వైద్యం, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థినులకు రగ్గులను పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి మరింత ప్రణాళికబద్ధంగా ప్రయత్నాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతుల అందించడానికి నిరంతం కృషి చేస్తుందని కృషిచేస్తుందని మంత్రి అన్నారు. విద్యావ్యవస్థ బలోపేతం చేయడమేకాకుండా వారికి ఆరోగ్వంతమైన వాతావరణం అందించటం ముఖ్యమని మంత్రి తెలిపారు.

కలెక్టరేట్‌లో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

-ఉద్యోగ జెఏసి చైర్మన్ దొంత నరేందర్

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 14 ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లాలోని లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్, అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మెదక్ జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ధర్నా చేపట్టారు. విధి నిర్వహణలో ఉన్న ఉన్నతాధికారులపై రైతుల పేరిట కొందరు దాడి చేయడం సిగ్గుచేటు అని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో వ్యక్తపరచాలి తప్ప రాళ్లతో, కర్రలతో దాడులు చేయడం సమంజసం కాదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, ట్రెస, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేందర్ గౌడ్, పద్మారావు, కలెక్టరేట్ ఏవోలు యూనూస్, బలరాం, డీబీసీడీవో నాగరాజు గౌడ్, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహా అధ్యక్షులు ఎండి. ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు యండి. ఫజులుద్దీన్, లీల, సంయుక్త కార్యదర్శి పోతురాజు శంకర్, టీఎన్జీవో ఏడుపాయల వనదుర్గ యూనిట్ కార్యదర్శి ప్రశాంత్, ట్రెస నాయకులు పరమేష్, నరేష్, ఇరిగేషన్ ఫోరం జిల్లా కార్యదర్శి శ్రీ హర్ష, ఉద్యోగులు సలీం, వెంకటేష్, సత్యనారాయణ, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

తల్లీకొడుకుల దారుణ హత్య

-నడిరోడ్డుపై పట్టపగలే హత్య చేసిన నాగరాజు

గుమ్మడిదల, నవంబర్ 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని బొంతపల్లి గ్రామం వీరభద్రనగర్ కాలనీలో కొన్ని సంవత్సరాలుగా స్థిరపడ్డ నాగరాజు పక్క ఇంట్లో ఉంటున్న సరోజినిదేవి(50), కుమారుడు అనిల్(30)లను నడిరోడ్డుపై పోడిచి చంపిన ఘటన కాలనీవాసులలో కలకలం రేపింది. స్థానికుల కథనం మేరకు ఇరు వర్గాల మధ్య జరిగిన గొడవ కారణంగా వ్యక్తిగత కక్ష పెంచుకొని పట్టపగలు మోటర్ సైకిల్‌పై వెళ్తున్న తల్లి, కొడుకులను అదే కాలనీలో వారిని హంతకుడు నాగరాజు అడ్డుకొని కత్తితో విచక్షణా రహితంగా పొడిచి హతమార్చాడు. అరుపులు విని చుట్టుపక్కల ప్రజలు గుమిగూడగా భయంతో సమీపంలోగల పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి లొంగిపోయినట్లు స్థానికులు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న సీఐ సుధీర్‌కుమార్, ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి, జిన్నారం ఎస్ఐ నాగలక్ష్మీలు ఘటన స్థలాన్నికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఏరియా హాస్పత్రికి తరలించారు. గుమ్మడిదల మండల చరిత్రలోనే జంట హత్య మొదటిది. ఈ విషయమై స్థానిక, మండల ప్రజలు భయాందోళన చెందుతూ మృతదేహాలను చూసి విచారం వ్యక్తం చేశారు.

చిల్వర్‌లో ఇల్లు దగ్ధం.. రూ. 3 లక్షల ఆస్తి నష్టం

అల్లాదుర్గం, నవంబర్ 14, ప్రభాతవార్త : అకస్మాత్తుగా సంభవించిన అగ్నిప్రమాదంలో పేద దళిత వర్గానికి చెందిన ఎర్రోళ్ల నాగయ్య ఇల్లు దగ్ధమైంది. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామంలోని నాగయ్య ఇల్లు గురువారం సాయంత్రం అకస్మాత్తుగా సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయి ఇంట్లోని వస్తువులు పూర్తిగా మంటల్లో బూడిద అయ్యాయి. కుటుంబ యజమాని ఎర్రోళ్ల నాగయ్య తనకున్న మేకలను తోలుకొని పంట చేను వద్దకు వెళ్లగా ఇంటి వద్ద ఎవరూ లేకపోవడంతో అకస్మాత్తుగా సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో పప్పులు బియ్యం కుట్టుమిషన్ ఇతర వంట సామాగ్రి వ్యవసాయ పనిముట్లు బట్టలు తదితర వస్తువులన్నీ మంటల్లో ఖాళీ బూడిద అయ్యాయి. ఇల్లు కాలిపోతున్న విషయాన్ని స్థానిక ప్రజలు పెద్దశంకరంపేట అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ లాభం లేకపోయింది. అప్పటికే ఇల్లు, ఇంట్లోని వస్తువులు కాలిపోయాయి. మేకలతో పంట చేను వద్దకు వెళ్లిన ఎర్రోళ్ల నాగయ్య ఇంటి వద్దకు వచ్చి చూసేసరికి ఇంటిముందు గ్రామస్తులు గుమిగూడడంతో తన ఇంటి వైపు చూడగా ఇల్లు మొత్తం తగలబడి కాలిపోయిన దృశ్యాన్ని చూసి కన్నీరు పెట్టాడు. కట్టు బట్టలు తప్ప ఇంట్లోని వస్తువులన్నీ అగ్నికి ఆహుతి అయ్యాయని రోదిస్తూ రైతు నాగయ్య తెలిపారు. ఇల్లు దగ్ధమవుతున్న విషయాన్ని తెలుసుకున్న తాసిల్దార్ మల్లయ్య సంఘటన స్థలానికి చేరుకొని కాలిపోతున్న ఇంటిని పరిశీలించారు. తన ఇల్లు కాలిపోయి ఉండడానికి తనకు నీడ లేక బజారున పడ్డానని రోదిస్తూ కుటుంబ యజమాని ఎర్రోళ్ల నాగయ్య అధికారులకు వివరించారు. మంటల్లో కాలిపోయిన తన ఇల్లుతో సహా ఇంట్లోని వస్తువులన్నీ ఖాళీ పోయి సుమారు మూడు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు నాగయ్య అధికారులకు వివరించారు. తాను నష్టపోయిన దానికి ప్రభుత్వపరంగా ఆదుకొని తనకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కన్నీరు పెడుతూ అధికారులను వేడుకున్నాడు.

గ్రౌండ్ బేస్డ్ లెర్నింగ్‌కు ప్రణాళికలు తయారుచేయాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 14 ప్రభాతవార్త:

జిల్లాలో అన్ని ఉన్నత పాఠశాలల్లో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని ప్రారంభించేలా పకడ్బంధీగా ప్రణాళికలు తయారుచేయాలని విద్యా శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశించారు. గురువారం మెదక్‌పట్టణంలోని ధ్యాన్‌చంద్ చౌరస్తాలో ఉన్న తెలంగాణ గురుకుల బాలికల కళాశాల, పాఠశాలలో గ్రౌండ్‌బేస్ లెర్నింగ్ విధానాన్ని సంబంధిత జిల్లా విద్యా శాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డిలతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యార్థినిలకు భౌతిక శాస్త్రంలోని దూరం, స్థానభ్రంశం, వడి, వేగం అనే అంశాలపై ఉపాధ్యాయుడిగా మారి వారికి అర్థమయ్యే రీతిలో బోధించారు. అనంతరం ప్రశ్నలతో వారి సామర్థ్యాలను పరీక్షించి వారిని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు చదువులో బట్టి విధానాన్ని పక్కనపెట్టి మన శాస్త్రవేత్తలు కనుగొన్న చక్కటి సూత్రాలతో అర్థం చేసుకొని సులభతరంగా విద్యను అభ్యసించాలని, తద్వారా ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చని చెప్పారు. త్వరలో జిల్లాలో ఉన్న సైన్స్, గణిత ఉపాధ్యాయులకు గ్రౌండ్ బేస్ లెర్నింగ్‌పై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, వీరు శిక్షణ పొందిన అనంతరం అన్ని ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లయితే విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచి భవిష్యత్తుకు పునాదులు వేసిన వాళ్లమవుతామని కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడించారు. అనంతరం అగస్త్య ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న సైన్స్ మేళాను సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ సైన్స్ మేళాలో విద్యార్థులు స్వయంగా సరికొత్త ప్రయోగం తయారు చేసే విధంగా వారిని ప్రోత్సహించే దిశగా వారికి అవగాహన కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని, సృజనాత్మకతను, జిజ్ఞాసను పెంపొందించేలా ఈ సైన్స్ ప్రదర్శనలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈవో నీల కంఠం, రిసోర్స్ పర్సన్ ప్రభు, స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ తారా సింగ్, సంబంధిత ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

విద్యార్థినీలతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

ప్రణాళికబద్ధంగా చదివి విజయాలను అందుకోవాలి

కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి, చిత్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి

విజేతలను ఆదర్శంగా తీసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి విజయాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో గోల్ పెద్దగా పెట్టుకొని ప్రణాళిక బద్ధంగా ప్రతి రోజూ చదివితే ఉన్నంతస్థానానికి ఎదుగుతారని తెలిపారు. డా॥ బి.ఆర్.అంబేద్కర్‌లాగా కష్టపడి చదువుకొని సమాజానికి ఉపయోగపడేలా ఉన్నంతంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. టిజిపిఎస్‌సి గ్రూప్-2, గ్రూప్-3 పోస్టలతో పాటు అన్ని ప్రభుత్వ పరీక్షలకు చక్కగా చదువుకొని రాయలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గ్రంథాలయంలో అవసరమైన వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల్లో అన్ని సౌకర్యలు ఏర్పాటు చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజల హరికృష్ణ, ఎం.డి.ఇమామ్(అత్తు), బొమ్మల యాదగిరి, అలకుంట మహేందర్, కలీం, లక్ష్మీ, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గురువారం బాలల దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా సంక్షేమ అధికారి శారద, అదనపు డిసిపి మల్లారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి దేవకిదేవీ తదితరులు పాల్గొన్నారు, అనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలో శిశు సంరక్షణ కేంద్రాల పిల్లలతో కేక్ కట్ చేశారు.

ఇండస్ట్రియల్ టూర్‌కు జెఎన్‌టియు విద్యార్థులు

చౌటకూరు, నవంబరు 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ విద్యార్థులు గురువారం ఇండస్ట్రీయల్ టూర్‌కు బయలెక్కారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో గల కిర్నీ పరిశ్రమను నాలుగో ఏడాది సివిల్ ఇంజనీర్‌లో విద్యను ఆందుకుంటున్న విద్యార్థులు సందర్శించేందుకు పయలమయ్యారు. పరిశ్రమలో ఆయా విభాగాల్లో జరుగుతున్న పనులు, యంత్రాలలో స్టీల్, వంతెనలు, మెట్రో స్టేషన్ల నిర్మాణానికి వినియోగించే స్టీల్ స్ట్రక్చర్‌ను తయారు చేసే తీరుపు విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి నరసింహా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండస్ట్రీయల్ టూర్‌కు పయనమైన జేఎన్టీయూ విద్యార్థులు

కలెక్టర్‌పై దాడికి నల్లబ్యాడ్జీలతో నిరసన

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 14, ప్రభాతవార్త: వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై జరిగిన దాడికి నిరసనగా రామాయంపేట మున్సిపల్ అధికారులు మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్‌పై దాడి చేసిన దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని అన్నారు. జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్, ఇతర ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్న సందర్భంగా దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించుకునే మార్గం చూడాలి తప్ప, చట్టాన్ని తమ చేతిలో తీసుకొని విధుల నిర్వహిస్తున్న అధికారుల మీద దాడులు చేయడం సరైంది కాదని అన్నారు. ఇటువంటి ఘటనలను తెలంగాణ పౌర సమాజం, రాజకీయ పక్షాలు, ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌లోని ఇతర అధికారులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న మున్సిపల్‌కమిషనర్, మేనేజర్,అధికారులు

సమస్యలకు నెలవు ఏడుపాయల దుర్గమాత ఆలయం

◆ ప్రసాద్ దర్శన్ ప్రతిపాదన ఏది...? ◆ ఎంపి ఆదేశించినా అలసత్వం వీడని అధికారులు

వనదుర్గా భవాని మాత ఆలయం(ఫైల్‌ఫొటో)

పాపన్నపేట, నవంబరు 13, ప్రభాతవార్త: ఆధ్యాత్మిక, పర్యాటక క్షేత్రాలకు విచ్చేసే భక్తులకు శాశ్వత సౌకర్యాలు కల్పించినప్పుడే ఆ క్షేత్రాలు భక్తులు, పర్యాటకులతో రద్దీగా ఉంటూ ఆదాయం అధికంగా సమకూరుతుంది. మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ సన్నిధి మాత్రం ఇందుకు భిన్నంగా సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతోంది. భక్తిభావంతో ఇక్కడికి వచ్చే భక్తులు సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెట్లు, గుట్టలు, షామియానాల్లోనే భక్తులు మొక్కులు చెల్లించుకుని వెళుతున్నారు. ప్రతి ఏటా ఆలయానికి వచ్చిన భక్తులు మొక్కుల రూపేణా చెల్లించుకుంటున్న సొమ్ము రూ.10 కోట్లవరకు ఉంటుంది. అదేవిధంగా మహాశివరాత్రి పర్వదినాల సందర్భంగా నిర్వహించే జాతర ఉత్సవాలకు ప్రభుత్వం కోట్ల రూపాయలు కేటాయిస్తుంది. ఆదాయం సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ ఆమేరకు సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. ఆలయంలో సమస్యలు విపరీతంగాఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడు కనిపించడం లేదు. కనీసం పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడం లేదు. క్షేత్ర పరిసరాలు, అతిథి గృహాలు, పరిసరాలు చెత్తాచెదారంతో అపరిశుభ్రతకు నిలయాలుగా మ

Main-II(MDk)-NOV 14:Main-II(MDk)-NOV 14.qxd 11/14/2024 10:19 PM Page 1

ఈదులపల్లి పాఠశాలలో బాలలదినోత్సవం

పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల ప్రదానం దృశ్యం

రామచంద్రాపురం, నవంబరు 14, ప్రభాతవార్త: తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని రామచంద్రాపురం ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని 223-24 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు మధుసూదన్, శాలిని, శ్రావణి, ఆకాష్, కీర్తన, నాదినిలకు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు నాగభూషణం, రాములు, మోహన్‌రెడ్డి, శంకర్, బసవరాజ్, విఠల చారి, శర్మ, రాఘవేందర్ చారి, ప్రతాప్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, గోపాల్, శ్రీరామశాస్త్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు

-అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలలదినోత్సవంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

పుల్‌కల్, నవంబరు 14, ప్రభాతవార్త: క్రమశిక్షణతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును సాధించుకోవచ్చని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన పుల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించిన బాలలదినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కావాల్సిన సౌకర్యాలపై చంద్రశేఖర్ ఆరా తీశారు. సౌకర్యాల కొరకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, పాఠశాల ప్రత్యేక అధికారి ఇందిర, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణ్ చక్రవర్తి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

సంగారెడ్డిలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న చైర్మన్ అంజయ్య

సంగారెడ్డి, నవంబరు 14, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం సంస్థ చైర్మన్ జి అంజయ్య సంస్థ కార్యదర్శి వసుంధర, రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ అధికారి మాణయ్య, విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ జి అంజయ్య సూచించారు. బాల్యం నుంచే పుస్తకాల పఠనంపై ఆసక్తి కనబర్చాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సహాయ గ్రంథాలయ పాలకులు ఆర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన నేతలు

జహీరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో అనారోగ్యంతో అవస్థలు పడుతున్న బాధితులకు మెరుగైన చికిత్స అందుకునేందుకు గురువారం కాంగ్రెస్ నాయకులు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. నర్సింహులు, రెహానాబేగం, వందన మాణిక్, జగదీశ్వరి, దేవయ్య, రమాదేవిలకు 3 లక్షల 30వేల రూపాయల చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మక్సుద్ రామలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భద్రాచలం, బాసరలకు బస్సులు ప్రారంభం

-డిఎం వెంకటేశ్వర్లు

హుస్నాబాద్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త: నేడు అనగా శుక్రవారం నుండి హుస్నాబాద్ బస్ డిపో నుండి భద్రాచలం, బాసరలకు ఎక్స్‌ప్రెస్ బస్సులు నడిపించనున్నట్లు డిపో మేనేజరు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో బాసర, భద్రాచలం పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులు, ప్రయాణికులు ఈ బస్సులను వినియోగించుకోవాలన్నారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలు, బస్సు సౌకర్యాలు, ప్రజల అభిప్రాయాల కోసం నేడు శుక్రవారం 11:30 నిమిషాల నుండి 12:30 వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కావున ప్రజలు 7382852772 నంబర్‌కు సంప్రతించి తమ సలహాలు, సూచనలు అందించాలన్నారు.

ప్రపంచ డయాబెటిక్ డే ర్యాలీ

జోగిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: ప్రపంచ డయాబెటిక్ డేను పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ జోగిపేట ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్ఆర్ఎం కళాశాల నుంచి ర్యాలీ ప్రారంభించి అంబేద్కర్ విగ్రహం, హనుమాన్ చౌరస్తా మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా క్లబ్ జిల్లా కార్యదర్శులు డాక్టర్ అనంతరెడ్డి, రాంబాబులు మాట్లాడుతూ ప్రతి మనిషి రోజు నిత్యజీవితంలో ఉదయం నడక, యోగా చేయాలని సూచించారు. ఆహారపు అలవాట్లు మార్చుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. క్లబ్‌పక్షాన ఉచిత మధుమేహ చికిత్సలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జోగిపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షులు అల్లె శ్రీకాంత్, కార్యదర్శి ఎస్.జగన్మోహన్‌రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటి ఛైర్మెన్ మక్త జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య, క్లబ్ జోన్ ఛైర్మెన్ రామక్రిష్ణ, కోశాధికారి జి.సంతోష్, మాజీ అధ్యక్షులు సురేందర్‌గౌడ్, సభ్యులు పి.సంతోష్, ఎం.రాజు, ఎస్ఆర్ఎం కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ డయాబెటిక్ డే ర్యాలీలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ నాయకులు

యాదవ సదర్‌ను రాజకీయం చేయొద్దు

షాద్‌నగర్ నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 14 : షాద్‌నగర్ పట్టణంలో ఈనెల 10న జరిగిన యాదవ సదర్ సమ్మేళనంలో జరిగిన లాఠీచార్జీకి ఏ రాజకీయ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని నియోజకవర్గ యాదవసంఘం నాయకులు స్పష్టం చేశారు. ఏపార్టీకి సంబంధం లేకుండా యాదవులంతా ఒక్కటై సదర్‌ను జరుపుకున్నామని, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా అబ్బురపరిచే విన్యాసాలతో, దున్నపోతుల సయ్యాటలతోసాగిందని, కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎంపీ డి.కె.అరుణ, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డిలతో పాటు యాదవ ప్రముఖులు పాల్గొని యాదవ ల ఐక్యతను చాటి చెప్పారన్నారు. కానీఇద్దరు యువకుల మధ్య జరిగిన చిన్న సంఘటన వలన పోలీసులు లాఠీచార్జీ చేశారని, అంతేకానీ ఏ రాజకీయ పార్టీకి ఈ ఘటనకు సంబంధం లేదని వారు తేల్చి చెప్పారు. కొందరు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఈ పార్టీ వారు, ఆ పార్టీ వారని మా మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి దుశ్చర్యలు ఇకపై చేయకూడదని వారు కోరారు. రాబోయే రోజుల్లో కూడా యాదవులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగుతామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎల్లనమోని యాదయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ దారమోని బక్కన్నయాదవ్, గున్నభీమయ్య యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి నడికుడ రఘునాథ్ యాదవ్, దంగు శ్రీని వాస్ యాదవ్, తాలుకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, సదర్ కమిటీ అధ్యక్షుడు నడికుడ యాదగిరి యాదవ్, పట్టణ అధ్యక్షుడు నక్క బాల్‌రాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, బాలమోని మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, దొంద్ర ప్రవీణ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నడికుడ అశోక్ యాదవ్, చీపిరి పరశురాములు యాదవ్, అనిల్ యాదవ్, లింగం యాదవ్ పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

కసిరెడ్డినారాయణరెడ్డిఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటులో భాగంగా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బుధవారం నాడు పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల నుంచి వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అధిక రేటును కల్పిస్తుందని తెలిపారు అదేవిధంగా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కల్పిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకోవాలని దళారుల మోసాలకు మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చే ఓట్లలో తేమశాతం తక్కువగా ఉండే విధంగా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఎమ్మార్వో నాగార్జున, మండల వ్యవసాయ అధికారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు దోమ మోహన్ రెడ్డి ,అంజయ్య గుప్తా, శ్యామ్ సుందర్ రెడ్డి, నయుం,యాట నరసింహ, కాకి కృష్ణ, అజీమ్, నాయకులు పాల్గొన్నారు.

చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ భూపాల్ హెచ్చరిక

చేవెళ్ళ, నవంబరు 14, ప్రభాతవార్త : చేవెళ్ల పరిసర ప్రాంతాల్లో లైసెన్స్‌లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ భూపాల్ హెచ్చరించారు. గురువారం చేవెళ్ల చౌరస్తాలో ట్రాఫిక్‌పోలీస్ స్టేషన్ ఇంచార్జి ఆర్ఐగణేస్‌తో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. నంబర్‌ప్లేట్‌లేని వాహనాలను, మైనర్‌లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారిని స్పషల్ డ్రైవ్‌లో గుర్తించి కెసులు నమోదు చేశారు. ఈసందర్భంగా చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ భూపాల్ మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, ఆటోలో డ్రైవర్ పక్కన ప్రయాణికులను కుర్చోపెట్టుకోవడం నెరమన్నారు. ఆటోలో కచ్చితంగా డ్రైవింగ్‌లైసెన్స్,ఇన్స్‌రెన్స్‌లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబందనలు పాటించాలని, నంబర్ ప్లెట్ లేకుండా వాహనాలను నడుపరాదని, త్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్‌లు డ్రైవింగ్ చేయడం నెరమన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,నిబంధనలు పాటించకుంటేచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో చేవెళ్ల పోలీస్ స్టేషన్ డిఐ రమేష్‌నాయుడు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

చేవెళ్ల చౌరస్తాలో స్పెషల్ డ్రైవ్‌లో బాగంగా ఆటోలను తనిఖీ చేస్తున్న చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ భూపాల్,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇంచార్జి ఆర్ఐ గణేష్‌లు

అంతర్జాతీయ సహకార వారోత్సవాలు



జెండా ఆవిష్కరించిన పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య

కుల్కచర్ల, నవంబరు 14, ప్రభాతవార్త : కుల్కచర్ల సహకార సంఘాన్ని అన్ని విధాలఅభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కనకం మొగులయ్య అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో అంతర్జాతీయ సహకార సంఘంవారోత్సవాల్లో భాగంగా సహ కార సంఘం ఆవరణలోడిసిఓ నాగలింగాచారితో పాటు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంతో పోలిస్తేసహ కార్మి సంఘం లావాదేవీలువిపరీతంగాపెరిగాయని రైతులు వ్యాపారస్తుల రుణాలను సకాలంలో అందించి వారి మన్ననలు పొందిందని అన్నారు. అనంతరం పిఎసిఎస్ డైరెక్టర్లతో కలిసి సహకార సంఘంగీతాన్ని ఆలపించారు. పిఎసిఎస్ డైరెక్టర్లు కటికె నర్సింలు,కొండయ్య, భీమయ్య, తుప్పలు రత్నమ్మ సీఈవో బక్కారెడ్డి కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి. ఎస్ ఆంజనేయులు జోగు వెంకటయ్య, గోపాల్ యాదయ్య సహకార సంఘం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలి

తాండూరు టౌన్ నవంబరు14,ప్రభాతవార్త : సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ పేదప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని సామాజికవేత్త దొరిశెట్టి సత్యమూర్తి అన్నారు. గురువారం తాండూర్ పట్టణంలోని వాల్మీకినగర్‌లోదీపావళిపండుగను పుర స్కరించుకొని ట్రావెలింగ్ బ్యాగులు, మిఠాయిలను పంపిణీ చేశారు. దీపావలి పండుగ సందర్భంగా బ్యాగులను, మిఠాయిలను దొరిశెట్టి సత్యమూర్తి పంపిణీ చేయడం పట్ల వాల్మీకి నగర్ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

బిజెపి సభ్యత్వ నమోదు పండుగలా చేపట్టాలి

ఇబ్రహీంపట్నం, నవంబరు 14, ప్రభాతవార్త : బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండుగలా చేపట్టాలని మంచాల మండల సభ్యత్వ నమోదు ఇన్చార్జి మరిపల్లి అంజయ్యయాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చి రెడ్డి అన్నారు. గురువారం మంచాల మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో మండల అధ్యక్షుడు పాండాల జంగయ్య గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా హాజరైన మంచాల మండల సభ్యత్వ నమోదు ఇన్చార్జి మరిపల్లి అంజయ్య యాదవ్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చి రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోమోదీహయాంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీలో చేరేలా కృషి చేయాలన్నారు. యువత మోదీని ఆదర్శంగా తీసుకొని దేశం కోసం పనిచేయాలన్నారురాష్ట్రనాయకులు వింజ మూరు వెంకటరెడ్డి, దన్నెభాషయ్య, మారగోని శ్రీశైలం, పిఎసిఎస్ డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు నూకరాజు, గడ్డం రాజేందర్ రెడ్డి, మండల సభ్యత్వాలు కన్వీనర్ బండి రాజు గౌడ్, కో కన్వీనర్‌లు, చివరాల పాండు లున్నారు.

కుల గణనను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

మాజీ జడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు14 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్రసామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఫరూఖ్‌నగర్ మాజీ జడ్పీటీసీ పి.వెంకట్ రాంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మధురాపూర్ గ్రామంలో చేపట్టిన సర్వేను మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్ తదితరులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కులగణన చేస్తున్న సిబ్బందితో, ప్రజలతోవారు మాట్లాడారు. అనంతరం వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంచేపడుతున్న సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగ స్వామ్యులు కావాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయంకోసం రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

దేశాభివృద్ధిలో చాచా నెహ్రూ పాత్ర కీలకం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,

కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 14 : స్వాతంత్ర్య పోరాటంతో పాటు భారతదేశ అభివృద్ధిలో పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ పాత్ర ఎంతో ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ 135వ జయంతిని పురస్కరించుకొని గురువారంపట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ కబందాల నుండి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో గాంధీ తర్వాత అంతటి పోరాటం చేసిన వ్యక్తి నెహ్రూ అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రపంచ దేశాల మాదిరిగా అభివృద్ధి చెందేందుకు పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడని కొనియాడారు. నేడు భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి పంచవర్ష ప్రణాళికలుఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు.

యాచారం మండలంలో కుటుంబ సర్వే

యాచారం, నవంబరు 14, ప్రభాతవార్త: యాచారం మండల పరిధిలోని అయ్యవారిగూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్ ఆధ్వర్యంలో కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఉదయం7 గంటల నుంచి 9 గంటల వరకు సర్వే నిర్వహించి, ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పాఠశాలల బోధనలు చేపట్టి, రెండు గంటల నుంచి రాత్రి 9 గంటలవరకు ఇంటింటా తిరిగిసమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సర్వే కాలంలో సమయం పాలన పాటిస్తూ విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సర్వేకు ప్రజలు బాధ్యతగా స్పందిస్తున్నట్లు తెలిపారు.

బాలల దినోత్సవంలో పాల్గొన్న చైర్మన్

బాలల దినోత్సవంలో మాట్లాడుతున్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మచ్చేందర్

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిరం విద్యాలయంలో గురువారం నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చేందర్ మాట్లాడుతూ శిశుమందిరాలు నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. శిశుమందిరాల్లో విద్యతో పాటు మన సంస్కృతీసంప్రదాయాలు, క్రమశిక్షణ విద్యార్థిదశ నుంచే నేర్పిస్తున్నాయని గుర్తు చేశారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. పాఠశాల ప్రధానాచార్యులు చైర్మన్ మచ్చేందర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ అనుముల ఆరుతి, పాఠశాల కమిటి సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్, ఆర్‌డబ్లుఎస్ ఏఈ జైపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉర్దూ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న డిఎస్‌సి అభ్యర్థులు

జహీరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త: ఉర్దూ బ్యాక్‌లాగ్ పోస్టులను డిఎస్సి 2024లో భర్తీ కాకుండా మిగిలిపోయిన ఎస్సి, ఎస్టి బ్యాక్‌లాగ్ సీట్లను డిరోస్టర్ చేసి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని 2024 డిఎస్‌పి రాసిన అభ్యర్థులు గురువారంరోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ ఉర్దూ మీడియంలో టీచర్ పోస్టు ఎన్నో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయని, వాటిని మెరిట్ విద్యార్థులతో భర్తీ చేయా లన్నారు. ఉర్దూ టీచర్‌ల కొరతను తీర్చాలని వినతి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, మహమ్మద్ జలీల్ ఆహ్మద్, మహమ్మద్ అక్బర్, జుబేర్, ఇస్మాయిల్ అత్తార్ గరి, ముబీన్, సయ్యద్ సాబీర్ అలీ, ఎస్‌టియు అధ్యక్షులు అబ్దుల్ హఫీజ్, బషీర్ ఆహ్మద్, డిఎస్‌పి 2024 అభ్యర్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి టీచర్‌ను అభినందించిన సిఈఓ

అల్లాదుర్గం, నవంబరు 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని గడిపెద్దాపూర్‌లో అంగన్‌వాడి టీచర్ ప్రయణ్ కుటుంబ సమగ్ర సర్వేలో 135 ఇండ్లలో సర్వే పూర్తిచేయడం అభినందనీయమని జిల్లా పరిషత్ సీఈఓ సిహెచ్ ఎల్లయ్య ఆనందం వ్యక్తం చేస్తూ ప్రణయ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గురువారం గడిపెద్దాపూర్‌ను ఎల్లయ్య తనిఖీ చేశారు. గ్రామంలో కొనసాగుతున్న సర్వేను పర్యవేక్షించారు. తప్పులు లేకుండా సర్వే వివరాలను నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. గడిపెద్దాపూర్‌లోని వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఇబ్బందులు కల్గకుండా కేంద్రం నిర్వాహకుల వడ్లను కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎన్ చంద్రశేఖర్, సూపరిండెంట్ కే శంకర్, ఈ పంచాయితీ కార్యదర్శి రాములు, ఐకెపి సిసిలు సిద్దేశ్వర్, విఓ హిమబిందు, సునీత తదితరులు పాల్గొన్నారు.

విష్ణు ఉన్నత పాఠశాలలో బాలలదినోత్సవం

నర్సాపూర్ నవంబర్ 14 ప్రభాతవార్త: నర్సాపూర్ సమీపంలోని బివి.ఆర్.టి కళాశాలలోని విష్ణు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విష్ణు ఉన్నత పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలు పాటలు నాటికలు వంటి కళా ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. ఈ కళా ప్రదర్శనలు చూపరులను ఎంతగానో అలరించాయి ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించడం కోసం అవగాహన కలిగించారు. ఈ మేరకు విష్ణు ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ జామి, ఉపాధ్యాయులు విశ్వనాథ్, రమేశ్, వెంకటేశ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి మైసిగండి అమ్మవారి జాతర

కడ్తాల్, నవంబరు 14, ప్రభాతవార్త: పేదల ఇలవెల్పు, శక్తి స్వరూపిణిగా వెలుగొందుతూ ప్రసిద్ధి చెందిన కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ అమ్మవారి జాతర, బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ రమావత్ శిరోలి వంతునాయక్, ఆలయ ఈఓ స్నేహలతలు తెలిపారు. 6రోజుల పాటు జరిగే ఉత్సవాల కోసం మైసిగండి మైసమ్మ ఆలయాన్ని విద్యుద్దీపాలు, పచ్చటి తోరణాలు, పుష్పాలతో అలం



నెహ్రూ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

సిద్దిపేట రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త : భారతదేశ తొలి ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నెహ్రూ పార్కు సమీపంలో ఆయన విగ్రహానికి టిపిసిసి నాయకులు దరిపల్లి చంద్రం, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు అత్తు, నాయకులు సాకి అనంద్, బొమ్మల యాదగిరి, వహీద్‌ఖాన్, లక్ష్మీ, మెరుగు రాజు, గయాజుద్దీన్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ నెహ్రూ అడుగుజాడల్లో నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారునెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు.

చిన్నశంకరంపేట మండలంలో...

చిన్నశంకరంపేట, నవంబర్ 14,ప్రభాతవార్త: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నశంకరంపేటలో మాజీ సర్పంచి రాజిరెడ్డి పండిట్ నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు.అలాగే ఆదర్శ పాఠశాలలో జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీసాయి విద్యాలయం ప్రిన్సిపల్ మల్లీఖార్జున్, జీవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

స్వయం పరిపాలన దినోత్సంలో పాల్గొన్న విద్యార్థులు

కోహెడ, నవంబరు 14, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీఆదర్శ ఇంగ్లీష్ మీడియంలో పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలజ, కరస్పాండెంట్ అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితో నాయకులు కుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, నవంబరు 14 ప్రభాతరవార్త: మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై అసంపూర్తిగా మిగిలిపోయి ఉన్న పనులు కుల సంఘాల భవనాలు, అలాగే కానుకుంట రోడ్డు నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, జిల్లా నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిలు గురువారం పటాన్‌చెరులోని ఆయన నివాసంలో కలిసి చర్చించడం జరిగిందని వారు తెలిపారు. పలు అంశాల పై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పందిస్తూ గుమ్మడిదల మండలంలో పలు పనుల నిమిత్తం ప్రణాళిక తయారుచేసి కానుకుంట రోడ్డు పనుల కోసం స్థానిక ఎంపీని, మంత్రులను కలిసి సమస్యను వారికి వివరించి ఉన్నతాధికారులను సంప్రదించి త్వరలో పనులను ప్రారంభించి కానుకుంట, ఇతర గ్రామాల ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలో పనులు పూర్తి చేస్తామని సానుకూలంగా స్పందించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ మన్నన్

చిన్నశంకరంపేట, నవంబరు 14,ప్రభాతవార్త: రైతులు దళారును నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మన్నన్ సూచించారు. గురువారం నాడు చిన్నశంకరంపేటలోని వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు.

రైతు శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయం

చిన్నశంకరంపేట, నవంబరు 14,ప్రభాతవార్త: రైతు శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయమని మడూర్ సొసైటీ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి మడూర్ సహకార సంఘం భవనం ముందు సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ, ఎరువులను విక్రయిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలు కాకుండా రుణాలను అందించి, వారికి ఆర్థికంగా బలోపేతం చేయడమే సహకార సంఘాల ముఖ్య ఉద్దేశమని వివరించారు. కార్యక్రమంలో సీఈవో క్రిష్ణ, సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరించిన దృశ్యం

మురుగు నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేయవద్దు

మున్సిపల్ కార్యాలయం ఎదుట అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల జెఎసి సంఘం ధర్నా

అమీన్‌పూర్, నవంబరు 14 ప్రభాతవార్త: అమీన్‌పూర్ చెరువులోకి పైప్‌లైన్ ద్వారా చేరుతున్న కలుషిత నీటిని నాలాకు మళ్లించడం, పెద్ద చెరువు ట్యాంక్ చుట్టూ(ఎస్‌టీపీ) మురికి శుద్ధి ప్లాంట్ లను ఏర్పాటు చేయవద్దని మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న 20 లేఅవుట్‌ల రైతులు, ముంపు బాధితుల జేఏసీలో 5వేల మంది సభ్యులు మురుగు నీరు పెద్ద చెరువులోకి రాకుండా నాలాకు మళ్లించేలా కొత్త పైపులైన్ వేయాలని మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డిని కోరారు. అమీన్‌పూర్ పెద్ద చెరువులోని 93.5 ఎకరాలలో ఉన్న సహజజలాలు పారిశ్రామిక కాలుష్య మురుగు నీరు, నివాస మురుగు నీటితో 465 ఎకరాలకు విస్తరిస్తున్నట్లు మీకు తెలిసినందున, పరిశ్రమల మళ్లింపుకోసం కొత్త పైప్‌లైన్‌ను వేయాలని అభ్యర్థించారు. కలుషితనీరు, డ్రైనేజీనీరు చెరువుకు నాలాకు దూరంగా ఉందని తెలిపారు. బొల్లారం ప్రాంతం, వాణినగర్ పరిసరాలు, వెదిరి టౌన్‌షిప్, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ పరిసరాలు తదితర ప్రాంతాల నుంచి పారిశ్రామిక కలుషిత నీరు, డ్రైనేజీ నీరు చెరువులోకి చేరి మట్టి, వాయు, భూగర్భ జలాలు

మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

విపరీతంగా కలుషితమవుతున్నాయి.ఇది మా ప్లాట్ల నాణ్యతను, పర్యావరణ ఆరోగ్యాన్ని, ప్రజారోగ్యాన్ని మరింత దిగజార్చుతోందని చెప్పుకొచ్చారు. కావున బొల్లారంప్రాంత డ్రైనేజీ, వాణినగర్ పరిసర డ్రైనేజీ, వెదిరి టౌన్‌షిప్, పాంచజన్య డ్రైనేజీ, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పరిసర కాలనీల్లో చేరిన పారిశ్రామిక మురుగు నీటిని పైపులైన్ ద్వారా అనుసంధానం చేసి మురికి నీటిని సురక్షిత మార్గంలో నాలాకు మళ్లించాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద చెరువు పరిసరాల్లో చుట్టుపక్కల మురుగునీటి శుద్ధి ప్లాంట్‌లను ఏర్పాటు చేయవద్దని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఇది మా భూముల నాణ్యత క్షీణతకు దారి తీస్తుంది తెలిపారు. కొన్ని ఎగువన సాగు చేస్తున్న భూములు, దుర్వాసన, దోమల బెడద ఉందని చెప్పుకొచ్చారు. పైన పేర్కొన్న కారణాల వల్ల నివాస ప్రాంతం మధ్యలో ఉన్న ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు సరైన ఎంపిక కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు దగ్గర మురుగు నీటి శుద్ధి ప్లాంటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ సభ్యులు తెలిపారు.

దూమపానం, మద్యపానంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు

మద్యపానం, దూమపానానికి దూరంగా ఉండాలి

హుస్నాబాద్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త : ప్రజలు మద్యపానం, దూమపానాలకు దూరంగా ఉండాలని డాక్టర్ పిట్ల రాజు, లావుడ్య అనిత అన్నారు. గురువారం ప్రపంచ డయాబేటీస్ దినోత్సవం సందర్భంగా సురక్ష ఆసుపత్రి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద రన్నర్స్, స్విమ్మర్స్ లకు డయాబేటిస్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ మనిషి ప్రతీ రోజు వ్యాయామం చేయాలని,శరీర ఎత్తుకు తగ్గ బరువు ఉండాలన్నారు. మద్యపానం, దూమపానం లాంటివాటికి దూరంగా ఉండడంతో పాటు జంక్,ఫాస్ట్ ఫుడ్‌లను తీసుకోవద్దన్నారు. అతి మూత్రం,అతి దాహం, క్రమంగా బరువు తగ్గడం, అతిగా ఆకలి, శరీరంపై గాయాలు మానకపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు తప్పకుండా డయాబేటిస్ పరీక్ష చేయించుకోవాలన్నారు. అనంతరం దాదాపు 100 మందికి డయాబేటిస్ పరీక్షలు నిర్వహించారు. ఈ డయాబేటీస్ పరీక్షలను ఈనెల 30వ తేదీ వరకు సురక్ష ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహిస్తామని ప్రకటించారు.అ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత

విజేతలకు మెమోంటోలు అందిస్తున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త : సిద్దిపేట వాసవీ, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో వాసవీ క్లబ్స్ ఇంటరేష్నల్ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్ ఆదేశాల మేరకు బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అభయ జ్యోతి మనోవికాస కేంద్రంలోని విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు మర్యాల వాణి,వీరేశం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో ఘనంగా బాలల దినోత్సవం

చేర్యాల, నవంబరు 14,ప్రభాతవార్త : భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం చేర్యాల మండలంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతోపాటు అంగన్‌వ్వాడీకేంద్రాల్లో ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని వేచరేణి అంగన్‌వ్వాడీ 3వ కేంద్రంలో కేకును కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో అంగన్‌వ్వాడీ టీచర్, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబీకులకు పరామర్శ..ఆర్థిక సహాయం అందజేత

కొమురవెల్లి, నవంబరు 14, ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన నిరుపేద శివలింగు బుదేవ్వ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గత మూడురోజుల క్రితం మరణించింది. విషయం తెలుసుకున్న బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం తోపాటు 50 కిలలో బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బత్తిని యాదగిరిగౌడ్, దొడ్ల విష్ణుమూర్తిగౌడ్, తాళ్లపల్లి రాజుగౌడ్, పరుశురాంగౌడ్, శివలింగం, రమేష్‌గౌడ్, శివయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, నరేష్‌గౌడ్, స్వామిగౌడ్, నరసింహులు గౌడ్, గ్రామస్తులు రాజుయాదవ్, లక్ష్మణ్,ఎం.డి.బాబు, మాట్ల కిషన్ పాల్గొన్నారు.

అయిల్‌ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి

చిన్నకోడూరు, నవంబరు 14, ప్రభాతవార్త : అయిల్‌ఫాం సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని వ్యవసాయ అధికారి జయంత్‌కుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని గంగాపూర్ గ్రామంలో అయిల్‌ఫామ్ సాగులో అంతర్ పంటలుగా వేసిన మిర్చి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిల్‌ఫామ్ సాగుకు తోటల పెంపకం కోసం రైతులు ముందుకు వచ్చి అధిక లాభాలు పొందాలన్నారు. అయిల్‌ఫామ్ చేసిన తోటల్లో మూడు యేండ్లు అంతర్ పంటలు సాగుచేసుకోవచ్చునని తెలిపారు. అయిల్‌ఫాం తోటల 30 యేండ్ల వరకు ఆదాయం ఇస్తాయన్నారు. అయిల్‌ఫాం పంటకు గిట్టుబాటు ధర రూ.19 వేలు పలుకుతుందన్నార. కార్యక్రమంలో ఏఈవో లక్ష్మీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలి

గ్రంథాలయ చైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మిరుదొడ్డి, నవంబరు 14, ప్రభాతవార్త : దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని గ్రంథాయాలను అభివృద్ధి చేయాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తికి గురువారం నియోజకవర్గం నాయకులు, యువకులు వినతి పత్రం అందజేశారు. మిరుదొడ్డి, దుబ్బాక లైబ్రరీలను అభివృద్ధి చేసి మౌళిక వసతులను ఏర్పాటు చేసి డిజిటల్ లైబ్రరీలుగా మార్చాలన్నారు. దీంతో చైర్మన్ సానుకూలంగా స్పందించి కలెక్టర్‌తో మాట్లాడారని నాయకులు తెలిపారు. గ్రంథాలయాల్లో విద్యార్థులకు, నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని చైర్మన్ తెలిపినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సూకూరి ప్రవీణ్, కీసరి స్వామి, ఓబీసీ అధ్యక్షులు పడిచెర్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ శారద

అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

సిద్దిపేట అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆటలు, పాటలతోపాటు పౌష్టికాహారం అందించాలని సిడిపిఓ శారద అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని పొన్నాల, బొగ్గులేనిబండ, బక్రిచెప్యాల గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలలో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పొన్నాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భణీలకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వసంత, ఆర్‌సి రజిత, టీచర్స్ సరోజన, స్వప్న, పద్మలత, విజయలక్ష్మీ, లావణ్య, హెల్పర్స్ శ్రావణి, యాదమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి
సిఐ కోండ్ర శ్రీనివాస్

మట్లాడుతున్న సిఐ శ్రీనివాస్

హుస్నాబాద్ రూరల్, నవంబరు 14,ప్రభాతవార్త : విద్యార్థులు సామాజిక మ్యాధ్యమాలకు దూరంగా ఉండడంతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సిఐ కోండ్ర శ్రీనివాస్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీటీం సిబ్బందితో కలసి సైబర్‌నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మత్తుకు అలవాటు పడి వారి జీవితాలు పాడు చేసుకుంటున్నారన్నారు. మారకద్రవ్యాలకు, సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నాలన్నారు. సమాజంలో జరుగుతున్న కొన్ని ఆవాంచనీయ సంఘటనలు వివరిస్తూ వారికి విదించే శిక్షలు తెలియజేశారు.ముఖ్యంగా మహిళలు,బాలికల అభద్రతాభావినికి లోనవవద్దని,ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలుచోవాలన్నారు. వారికి ఎవరి వల్ల ఇబ్బందులు కలిగిన సందర్భంలో వారు ఏవిదంగా వ్యవహరించాలో తెలిపారు.తనతో కాదు అనుకున్నప్పుడు 100,8712667434 ఎమర్జెన్సీ నంబర్‌లకు సంప్రదించవచ్చన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వారికి స్పందించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేముల గణేష్, షీటీమ్ బృదం సదయ్య, ప్రశాంతి,కృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతర పోరాటం

మాట్లాడుతున్న రవీందర్

కొమురవెల్లి, నవంబరు 14, ప్రభాతవార్త : మండల పరిధిలో నిర్వహించిన మూడవ సిపిఎం మహాసభలు విజయవంతంగా ముగిసినట్లు మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మహాసభలలో ప్రజా సమస్యలపై పలు తీర్మాణాలు చేసినట్లు తెలిపారు. భవిష్యత్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయాలని తీర్మాణాలు చేసినట్లు తెలిపారు. మహాసభలలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.మండల నూతన కార్యదర్శిగా రామ్‌సాగర్ గ్రామానికి చెందిన తాడూరి రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శితో పాటు 11 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటి సభ్యులుగా బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, తేలు ఇస్తారి, బోడిగం వరలక్ష్మీ, తాడూరి మల్లేశం, నీల భిక్షపతి, బక్కిలి బాలకిషన్, పుల్లంలప్లి సాయిలు, తకడపల్లి శ్రీనివాస్, దాసరి చక్రపాణిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బకెల్లి బాలకిషన్,తేలు ఇస్తారి, నీల భిక్షపతి, తాడూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 71 అఖిల భారత సహకార వారోత్సవాలు

కోహెడ, నవంబరు 14, ప్రభాతవార్త : 71వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కోహెడ కార్యాలయంలో గురువారం అధ్యక్షుడు పెర్యాల దేవేందర్‌రావు సహకార జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారి బాలరాజు, పాలకవర్గ సభ్యులు మ్యాకల సురేందర్‌రెడ్డి, నీరటి దేవయ్య, పబ్బతి సుగుణమ్మ, జేరిపోతుల మణెమ్మ, గొంటి లక్ష్మయ్య, కొత్తూరు మనోహర్‌రెడ్డి, సీఈవో ముంజ మల్లికార్జున్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సహకార జెండాను ఆవిష్కరిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్

తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

బెజ్జంకి, నవంబరు 14, ప్రభాతవార్త : మండలంలోని మోయతుమ్మెద వాగు ఇసుక అక్రమ రవాణాదారులకు కల్పవృక్షమైందని అనుమతులు లేకున్నా అధికారుల అనమతులు ఉన్నాయని అక్రమ రవాణాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఖజానకు గండి కొడుతున్నారని వెంటనే ఇసుక అక్రమ రవాణాను అడ్డుకొని సామాన్యులకు అందేలా చూడాలని బిఆర్ఎస్ పార్టీ నాయకలు కనగండ్ల తిరుపతి గురువారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఇల్లు నిర్మించుకునేందుకు ఇసుక అనుమతుల కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. అదే ఒక ప్రైవేటు కంపెనీ నిర్మాణానికి రోజుకూ 50 ట్రిప్పుల ఇసుక అనుమతుల పేరుతో అక్రమంగా రవాణా చేస్తున్నారని తెలిపారు. మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో గుండలను పూడ్చేందుకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్లతో మట్టి రవాణా చేస్తున్నారని మట్టి రవాణాకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు వినియోగించడం సరికాదన్నారు. ట్రాక్టర్ వినియోగించుకోవడానికి అనుమతులు ఎవరూ ఇచ్చారని ప్రశ్నించారు.

సిద్దప్ప వరకవి ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

కోహెడ, నవంబరు 14, ప్రభాతవార్త : మండలంలోని గుండారెడ్డిపల్లి సిద్దప్ప వరకవి ఆశ్రమంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అనంతవరం ఆణిక్య లింగం తెలిపారు. సిద్దప్ప వరకవి విగ్రహం వద్ద పూజలతోపాటు సరస్వతి ఆలయంవద్ద గాయత్రి యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి నిజామాబాద్,మెదక్ తదితర ప్రాంతాల నుంచి ఇప్పటికే సిద్దప్ప శిష్యులు అశ్రమానికి చేరుకున్నారని తెలిపారు. శిష్యులచే భజన కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు.

నూతన వధువుకు పుస్తెలు, మెట్టెలు అందజేత

కొల్చారం, నవంబరు 15 ప్రభాతవార్త: బిజెపి కార్యవర్గసభ్యులు రామిరెడ్డి రఘువీరారెడ్డి సహకారంతో కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన కర్రె జ్యోతి, సత్యనారాయణ దంపతుల కుమార్తె పూజ వివాహానికి గురువారం బీజేపీ నాయకులు పుస్తెలు, మెట్టెలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, కిష్టపూర్ శక్తి కేంద్రం ఇన్‌ఛార్జి వడ్ల చంద్రశేఖర్, బూత్ అధ్యక్షుడు ఎంచర్ల శేఖర్ యాదవ్, సాదుల ఊషయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు

కొల్చారం, నవంబరు 15 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని వీరభద్ర ఆలయంలోని శివలింగానికి కార్తీక మాసం పురస్కరించుకొని నేడు (శుక్రవారం) ఉదయం నుండి సాయంత్రంవరకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పూజారి సంగప్ప ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం శివలింగానికి పూజలు, అభిషేకాలు,రుద్రాభిషేకం, ఆకాశదీపం, దీపారాధన కార్యక్రమాలు వీరభద్ర ఆలయ కమిటీ, గ్రామ భక్తుల తరపున నిర్వహించడం జరుగుతుందని, భక్తులు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వీరభద్ర కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజల్లో పాల్గొని ముక్కులు చెల్లించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు అన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, స్వెట్టర్ల పంపిణీ

చిన్నశంకరంపేట, నవంబర్ 14,ప్రభాతవార్త: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని చందాపూర్‌లో గురువారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సానీక్ష ఫౌండేషన్, అహిల్య, లయన్స్‌క్లబ్ సౌజన్యంతో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, మోటివేషన్ స్టిక్కర్లను అందించారు. అలాగే ఖాజాపూర్ తండాలోని అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వెట్టర్లను అందించారు. కార్యక్రమంలో సానీక్ష ఫౌండేషన్ చైర్మన్ డా..శివ నాయక్, భాస్కర్, స్వాతి, వెంకటేష్,రాజ్ కుమార్, శ్రీశైలం, విట్టల్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ కలలు సాకారం : శివయ్య

జెండాను ఆవిష్కరిస్తున్న సింగిల్‌విండో చైర్మెన్ శివయ్య

హుస్నాబాద్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త : నెహ్రూ కన్న కలలు విశాల పరపతి సహకార సంఘాల ద్వార సాకారం అవుతున్నాయని సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు. గురువారం పట్టణంలోని విశాల పరపతి సంఘంలో అంతర్జాతీయ సహకార వారోత్సవాలను పురస్కరించుకుని సహకార జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని నెహ్రూ ప్రతీ గ్రామంలో పంచాయతీ, పాఠశాలలు, బ్యాంకులు ఉండాలని కన్నకలలు సంఘం ద్వారానే నెరవేరుతున్నాయన్నారు. నేటి నుండి 20వ తేదీ వరకు సహకార వారోత్సవాలు జరుగుతాయని, పాలకవర్గంసభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి
బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లిఖార్జునరెడ్డి

హుస్నాబాద్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త : ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వానికి పట్టింపు లేదని, ఈ విషయంలో ప్రభుత్వం విఫలమయిందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జునరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పోతారం(ఎస్) గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పార్టీ నాయకులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు మద్దతు ధరతో పాటు 500

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

కంది, నవంబరు 14, ప్రభాతవార్త: మండలపరిధిలోని కలివేముల గ్రామంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం టిజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల జగ్గారెడ్డి సూచించారు. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటను మధ్య దళారులకు అమ్ముకుని ఆగం కావద్దని, కొనుగోలు కేంద్రానికి తరలించి మద్దతు ధరను అందుకుని ఆర్థికంగా లబ్ది పొందాలని నిర్మల జగ్గారెడ్డి రైతులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.మోతిలాల్ నాయక్, సంగారెడ్డి మార్కెట్ కమిటి చైర్మన్ రాంచందర్, నాయకులు రఘుగౌడ్, చేర్యాల ఆంజనేయులు, ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

డిసిసి బ్యాంక్‌లో వారోత్సవాలు

డిసిసి బ్యాంక్‌లో వారోత్సవాలు జరుపుకుంటున్న బ్యాంక్ అధికారులు

పుల్‌కల్, నవంబరు 14, ప్రభాతవార్త: జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వారోత్సవాలను మండల కేంద్రమైన డిసిసి బ్యాంక్‌లో గురువారం వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆవరణలో బ్రాంచ్ మేనేజర్ రాజనర్సింహులు జెండాను ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. బ్రాంచి మేనేజర్ రాజనర్సింహులు మాట్లాడుతూ రైతులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంక్‌లో బంగారు రుణాలను సైతం అందిస్తున్నామని, ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్రాంచి అసిస్టెంట్ మేనేజర్ మురళి, ఫీల్డ్ ఆఫీసర్ మురళీకృష్ణ, క్యాషియర్ ముఖిమ్ ప్రశాంత్, అనిల్, శారద, పుల్‌కల్ మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

విలేకరులతో మాట్లాడుతున్న టిపిటిఎఫ్ సభ్యులు

సంగారెడ్డి, నవంబరు 14, ప్రభాతవార్త: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని ఈ నెల 15న ఉదయం 10 గంటలకు సంగారెడ్డిలోని ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనముల రాంచందం, రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, లక్ష్మయ్య యాదవ్, సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్‌లు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్‌కుమార్, ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి, ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు యం.ప్రకాశరావు, ఎన్నికల అధికారిగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్‌లు హాజరువుతున్నారని పేర్కొన్నారు. సమావేశానికి సంగారెడ్డి జిల్లాలోని ఆయా మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు హాజరు కావాలని, అనంతరం నూతనకమిటి ఎన్నికలుంటాయని వివరించారు.

పొద్దుతిరుగుడు విత్తనాల పంపిణీ

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 14, ప్రభాతవార్త: జాతీయ ఆహారభద్రత పథకం-నూనెగింజలులో భాగంగా రైతులకు ఉచితంగా పొద్దుతిరుగుడు విత్తనాలు రెండు కెజిల చిరుసంచులను పంపిణీ చేసినట్లు రామాయంపేట ఇంచార్జి వ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూనెగింజల పంటల ద్వారా పండించిన ఉత్పత్తులకు జాతీయంగా, అంతర్జాతీయంగా అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో, తక్కువ కాలవ్యవధిలో తక్కువనీటిని వినియోగించుకొని అధికదిగుబడులు సాధించడానికి, వరికి ప్రత్యామ్నాయంగా పొద్దుతిరుగుడు పంటను ప్రోత్సహించే విధంగా రైతులకు ఉచితంగా రామాయంపేట వ్యవసాయ డివిజన్‌పరిధిలోని నిజాంపేట, చేగుంట రామాయంపేట మండలాలకు చెందిన 120 ఎకరాలకు సరిపోను పొద్దుతిరుగుడు విత్తన చిరుసంచులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పొద్దు తిరుగుడు పంటలో తిల్హాన్‌టెక్‌సన్ హెచ్‌వన్ అనే పొద్దుతిరుగుడు అధిక దిగుబడినిచ్చే వంగడం దిగుబడి క్షేత్రస్థాయిలో ఏవిధంగా వస్తుందో అంచనా వేయడానికి రైతులకు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ వంగడం దిగుబడి, చీడపీడల్ని తట్టుకునే గుణాలను, నీటి ఎద్దడిని తట్టుకునే గుణాలను అంచనావేసి క్షేత్రస్థాయిలో దీని దిగుబడి రైతుస్థాయిలో సంతృప్తికరంగా ఉన్నట్లయితే వచ్చే సీజన్‌లో మరింతమంది రైతులకు ఈ రకాన్ని చేరువలోకి తేవడంలో భాగంగా రైతులకు చిరుసంచుల పంపిణీ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ క్షేత్రస్థాయి ఫలితాలను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు సాయికృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

అల్లాదుర్గం, నవంబర్ 14, ప్రభాతవార్త: అల్లాదుర్గం మండలం అప్పాజీపల్లి గ్రామంలో గురువారం నాడు సగర విద్యార్థినీవిద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీచేశారు. రాష్ట్రీయ గ్రామీణ సంస్కృతి సగర మిషన్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మర్క సురేష్ సగర, నవీన దంపతులు రాష్ట్రవ్యాప్తంగా సగర విద్యార్థులకు ఉచితంగా బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అప్పాజీపల్లి గ్రామంలో ఉన్న సగర విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసినట్లు మెదక్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు సందిళ్ల సాయిలు సగర తెలిపారు. జిల్లావ్యాప్తంగా సగరులు ఉన్న అన్నిగ్రామాలలో స్కూలు విద్యార్థులకు బ్యాగులు పంపిణీచేసినట్లు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టిన సగర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మర్క సురేష్, నవీన దంపతులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అప్పాజీపల్లి సగర సంఘం అధ్యక్షులు శేంకూరి సాయిలు సగర, కోశాధికారి జ్ఞానమోల జగన్ సగర, సంయుక్త కార్యదర్శి రుక్కమోల్ల రామకృష్ణ సగర, మాజీ అధ్యక్షులు సాయిలు సగర, సంఘ సభ్యులు రాములు సగర, సత్తయ్య సగర, చెట్టుకింది మల్లేశం సగర, బసన్నపల్లి మల్లయ్య సగర, బసన్నపల్లి సురేష్ సగర, సంఘముల నీలయ్య సగర, శేంకూరి సంగయ్య సగర, చెట్టుకింది సత్తయ్య సగరతో పాటు గ్రామంలోని పాఠశాల సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

బాలల దినోత్సవంలో చిన్నారుల ప్రదర్శన



మల్చెల్మ జడ్పిహెచ్‌ఎస్‌లో బాలలదినోత్సవ వేడుకలు

విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

-బాలల దినోత్సవంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త: రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాదాన్యత ఇస్తోందన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహంలో ఏర్పాటుచేసిన బాలలదినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారి విద్యార్థులకు బాలలదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన నారాయణఖేడ్ ప్రాంతానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రావడంతో నియోజకవర్గంలో పేద విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, నియోజకవర్గంలోని ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియంలు సైతం మంజూరు అయ్యాయని ఆనందం వ్యక్తంచేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వసతి గృహాల్లో కాస్మెటిక్స్, డైట్ బిల్లులను 40 శాతం మేర పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. విద్యా ర్థులు క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని వివరించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, నాయకులు రమేష్‌చౌహాన్, నెహ్రూ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగల్‌గిద్దలో...

నాగల్‌గిద్ద, నవంబరు 14, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని గురువారం విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. నాగల్‌గిద్ద, కారముంగి, కరస్‌గుత్తి ప్రభుత్వ పాఠశాలల్లో నెహ్రూ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను జరుపుకున్నారు.

శ్రీవిద్య పాఠశాలలో...

పాపన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో గురువారం బాలలదినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. నెహ్రూ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా వివరించారు.

మల్చెల్మలో...

జహీరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్చెల్మ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనితకాంబ్లే, సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

పుల్‌కల్‌లో...

పుల్‌కల్, నవంబరు 14, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలో ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో గురువారం బాలలదినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు చాచానెహ్రూ వేష ధారణలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండల విద్యాధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రార్థనచేశారు. ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన మహేందర్‌రెడ్డి నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకుని విద్యార్థులకు మిఠాయిలు అందించి నోటిని తీపి చేశారు. కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులోకి డయాలసిస్ సేవలు

నర్సాపూర్ నవంబర్ 14. ప్రభాతవార్త: నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు ప్రారంభమయ్యాయి. దీంతో కిడ్నీ బాధితులు దూర ప్రాంతాలకు వెళ్లి, వ్యయప్రయాసలకోర్చి డయాలసిస్ చేసుకోవాల్సిన అవసరం తప్పింది. నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కావడంతో కిడ్నీ బాధితులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు ఈ నెల 4న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ చేతుల మీదుగా డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈమేరకు ఈ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. నర్సాపూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలోని మొదటి అంతస్తులో ఈ డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటుచేశారు. ఈ సెంటర్‌ను సుమారు 80లక్షల వ్యయంతో ఏర్పాటుచేయగా 5పడకలతో 24గంటల పాటు రోగులకు సేవలందించడానికి ముగ్గురు టెక్నిషియన్‌లను ఇద్దరు స్టాఫ్ నర్సులను నియమించారు. ఈ ఆసుపత్రిలో ఇప్పటి వరకు 18మంది కిడ్నీ రోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఒక్కో కిడ్నీ రోగికి వారంలో మూడుసార్లు డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం కిడ్నీ రోగులు

నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిలో కిడ్నీ బాధితుల కోసం ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్‌లోని పడకలు

ఆసుపత్రిలో తమపేర్లను నమోదు చేసుకున్న అనంతరం వారికి డాక్టర్లు రక్తపరీక్షలు చేస్తారు. అంతేగాక ఆరోగ్యశ్రీ వర్తించే వారికి అనుమతి పొందిన అనంతరం డయాలసిస్ ప్రక్రియను ప్రారంభిస్తారు. ఈ మేరకు నర్సాపూర్ నియోజక వర్గంలో సుమారు వందమందికి పైగా కిడ్నీ రోగులున్నారు. ఈ రోగులు ప్రతి నెలలో రెండు నుండి మూడుసార్లు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలైన సంగారెడ్డి, మెదక్, హైద్రాబాద్‌లలో డయాలసిస్ చేసుకుంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందుకు వారికి సుమారు 8వేల నుండి 10వేల వరకు ఖర్చు అవుతుంది. ఈ డయాలసిస్ సెంటర్ నర్సాపూర్‌లో ఏర్పాటు కావడంతో కిడ్నీ రోగులకు దూరభారాలు తగ్గి వ్యయప్రయాసలు తగ్గనున్నాయి. ఈ మేరకు ప్రతిరోజు పదిమంది రోగులకు డయాలసిస్ చేసేవిధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. రోగుల సంఖ్యనుబట్టి మరిన్ని సేవలు అందించనున్నారు. ఈమేరకు నియోజకవర్గంలోని అన్నిమండలాలు నర్సాపూర్‌తో పాటు శివ్వంపేట, కౌడిపల్లి, కొల్చారం, వెల్దుర్తి, తదితర మండలాల కిడ్నీ బాధితులకు నర్సాపూర్ ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుంది.

ఘనంగా సహకార సంఘాల వారోత్సవాలు

సహకార సంఘం భవనం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ రాజుయాదవ్

నర్సాపూర్ నవంబర్ 14 ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంలో అఖిలభారత సహకార సంఘాల వారోత్సవాలను పురస్కరించుకొని నర్సాపూర్‌లోని సహకార సంఘం భవనం వద్ద గురువారం నర్సాపూర్ సహకార సంఘం చైర్మన్ రాజు ఆధ్వర్యంలో సహకార సంఘాల 71వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ సహకార సంఘాల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజుయాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తున్నట్లు తెలిపారు. ఈ సహకార సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు ఇవ్వడంతోపాటు పంటల రుణ సౌకర్యం కూడా కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు రైతులందరూ సహకార సంఘాలను సద్వినియోగం చేసుకొని సభ్యత్వం పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ తోపాటు వైస్ చైర్మన్ రాజిరెడ్డి , సహకార సంఘం డైరెక్టర్లు కృపాచారి ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న పద్మమ్మ

పావన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాతను మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి గురువారం బిఆర్‌ఎస్ నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డితో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు మాజీ ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు.

నర్సాపూర్లో ఓపెన్ జిమ్ ఏర్పాటు

నర్సాపూర్ నవంబరు 14 ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ అన్నారు. గురువారం నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడానికి స్థలపరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్‌కు కావలసిన పరికరాలను త్వరలోనే తీసుకురావడం జరుగుతుందన్నారు. జూనియర్ కళాశాల, బాలికోన్నత పాఠశాలల పరిసర ప్రాంతాల్లో ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి, గుంతలను పూడ్చివేశారు. బాలికల పాఠశాలలో నూతనంగా మరుగుదొడ్లు నిర్మించుటకు కృషి చేస్తానన్నారు. బోర్ మోటార్ బాగుచేయించి నల్లాల కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి

గ్రంథాలయ దినోత్సవంలో వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

నర్సాపూర్ అక్టోబర్ 14 ప్రభాత వార్త: విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని వాటి వినియోగం తగ్గించాలని విష్ణు ఫార్మసీ కళాశాల హెచ్‌ఓడి కె. వనిత అన్నారు. గురువారం నర్సాపూర్ సమీపంలోని విష్ణు ఫార్మసీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ కలిగి ఉండాలని, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని కె.వనిత సూచించారు. గ్రంథాలయాలలోనే పుస్తకపఠనం చేయవచ్చన్నారు. కళాశాల హెచ్‌ఓడీలు కె.వనిత, సౌజన్య, లైబ్రేరియన్ రజిని. మొబిన్ ఇతర అధ్యాపకులు సంధ్యారెడ్డి, కళాశాల విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

పంచాయితీరాజ్ రాష్ట్ర డైరెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎఐటియుసి బాధ్యులు

రామచంద్రాపురం, నవంబరు 14, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎఐటియుసి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర డైరెక్టర్ సృజనకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి గ్రామ పంచాయతీ కార్మికసంఘం అధ్యక్ష, కార్యదర్శులు టంగుటూరి నర్సింహారెడ్డి, బి.వెంకట రాజంలు మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు 2 నెలల నుంచి 5 నెలల వరకు వేతనాలు అందకపోవడంతో కార్మికులు ఆర్థాకలితో అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. అనారోగ్యానికి గురైన కార్మికులు చికిత్స కొరకు ఆసుపత్రులకు వెళ్లేందుకు డబ్బులు లేక అవస్థలు పడుతున్నారని విచారం వ్యక్తంచేశారు. కార్మికులకు 8 గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. వారాంతపు పండగ, జాతీయ, ఆర్జిత సెలవులు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. కార్మికులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా అవసరం ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలన్నారు. కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని, కార్మికులకు సంవత్సరానికి 3 జతల యూనిఫాం, 250 గ్రాముల కొబ్బరి నూనె, 6 సబ్బులు, 2 కిలోల బెల్లం, చెప్పులు ఇవ్వాలని సూచించారు. ప్రమాదంలో మరణించిన వారికి 10లక్షల బీమా, సహజమరణానికి 5లక్షల బీమాసౌకర్యం కల్పించాలన్నారు. జిఓ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరీలను యథా విధంగా కొనసాగించాలన్నారు. కార్మికుల సమస్యలపై సమీక్షించి తగిన న్యాయం చేస్తామని డైరెక్టర్ హామీనిచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి గ్రామ పంచాయతీ కార్మిక సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, రామచంద్రయ్య, లోడే యాదయ్య పాల్గొన్నారు.

సనాతనధర్మాన్ని అందరూ కాపాడాలి

-వనదుర్గమ్మను దర్శించుకున్న అఘోరీమాత

ఏడుపాయల అమ్మవారిని దర్శించుకుంటున్న అఘోరీమాత

పావన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త: సనాతనధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అఘోరీమాత శివాని అన్నారు. గురువారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గాభవాని మాత ఆలయాన్ని అఘోరీమాత దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మాతను భక్తులు, ఆలయసిబ్బంది భక్తిశ్రద్ధలతో ఆలయ మర్యాదలతో స్వాగతం పాలికారు. ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అఘోరీమాత శివాని మాట్లాడుతూ ధర్మ పరిరక్షణ కొరకు హిందువులు ఏకతాటిపైకి రావాలని సనాతనధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆలయాల్లో ప్రతిష్ఠించి నిత్య పూజలందుకుంటున్న దేవతావిగ్రహాలను కొందరు దుండగులు ధ్వంసం చేస్తున్నారని, వారిపట్ల ఉపేక్షించవద్దన్నారు. ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను, భ్రూణహత్యలను అరికట్టాల్సిన అవసరం ఉందని అఘోరీమాత శివాని సూచించారు.

గ్రంథాలయాన్ని పరిశీలించిన చైర్మన్

గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మచ్చెందర్

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త: పట్టణంలోని గ్రంథాలయాన్ని గురువారం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చెందర్ పరిశీలించారు. గ్రంథాలయంలో అభ్యాసకులకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మచ్చెందర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో తాగునీటి ఏర్పాటు, పోటీ పరీక్షల పుస్తకాలు, ప్యాడ్లను, ఇంటర్నెట్ సదుపాయాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మచ్చెందర్‌ను గ్రంథాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగల్‌గిద్ద మండల మాజీ వైస్ ఎంపిపి పండరి యాదవ్, కంగ్టి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు ఎస్‌కె గంగారాం, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఝరాసంగం, నవంబరు 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిలమామిడి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకున్నారు. గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ, డిడిఎస్, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ లింగనిర్ధారిత వీర్యం వలన ఆడ దూడలు పెట్టేలా చేసి పాడి రైతులు ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. గోపాల మిత్ర సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్ర పశుసంవర్ధక శాస్త్రవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకునేందుకు పశువులకు పోషకాలు గల మేత, దాణా, మినరల్ మిక్స్‌ర్‌ను అందించాలన్నారు. శిబిరంలో గర్భకోశ చికిత్సలు, సాధారణ చికిత్సలు, కృత్రిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది, గోపాలమిత్ర సూపర్‌వైజర్ అర్జునయ్య, శివకుమార్, కృష్ణ, ఎ రాములు, రమేష్, శ్రీకాంత్, శివకుమార్, అశోక్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

మందిర